మహా కుంభమేళాలో ఎమ్మెల్యే


మహాకుంభ మేళాకు బయలు దేరిన ఎమ్మెల్యే కృష్ణారావు కుటుంబ సభ్యులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. 19న ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే ఇంటికి రావద్దని, సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలు, వృద్ధాశ్రమాలు, పేదలకు అన్న సమారాధన, పుస్తకాల పంపిణీ ఇతరత్రా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లోని పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఉపకేంద్రం పరిధిలోని పలు కాలనీల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ పిరునాయక్ తెలిపారు. ఉదయం 11 నుంచి 2 వరకు జలకన్య బస్టాప్, ఆల్విన్‌కాలనీ శివనగర్, సాయినగర్; మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు వేంకటేశ్వరనగర్, పాపిరెడ్డినగర్, మాధవరం కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

వసంతనగర్ సెక్షన్...

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్ పనుల్లో భాగంగా బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు భగత్‌సింగ్‌నగర్, సర్దార్‌పటేల్ నగర్, కేపీహెచ్‌బీ ఆరో ఫేజ్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సర్కారుపై బీఆర్ఎస్ కార్పొరేటర్ల ఆగ్రహం


కేపీహెచ్‌బీలో మాట్లాడుతున్న కార్పొరేటర్లు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు షాడో లీడర్లుగా తయారయ్యారని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. ఈ మేరకు కేపీహెచ్‌బీలో మంగళవారం కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబీహాబేగం, పండాల సతీష్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బాబురావు సమావేశమై రేవంత్ రెడ్డి సర్కారు పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం తొలి సీఎం కేసీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడం వెనక ఉన్నది ఎవరు అని ప్రశ్నించారు. వేడుకలు జరగకముందే బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల ఫ్లెక్సీలను తొలగించడం, నెలల తరబడి కాంగ్రెస్ లీడర్ల బ్యానర్లు, ఫ్లెక్సీలను ఉంచడం ఏమిటని అధికారులపై ఆగ్రహించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్న అధికారుల తీరు మార్చుకోవాలి లేదంటే నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరన్నారు.

నందమూరి తారకరత్నకు నివాళులు


బాలాజీనగర్‌లో తారకరత్నకు నివాళులర్పిస్తున్న నందమూరి సుహాసిని అక్క, యువసేన అధ్యక్షులు హరి సురేష్‌బాబు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : నందమూరి తారకరత్న వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల పరిధిలో టీడీపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలాజీనగర్ విజయ దుర్గ టిఫిన్ సెంటర్ చౌరస్తాలో నందమూరి సుహాసిని అక్క, యువ సేన అధ్యక్షులు హరి సురేష్‌బాబు ఆధ్వర్యంలో నివాళులర్పించి పేదలకు పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. కేపీహెచ్‌బీ సర్దార్‌పటేల్‌నగర్‌లోని గ్రేస్ వృద్ధాశ్రమంలో బాలయ్య యువసేన ఆధ్వర్యంలో అన్నసమారాధన చేశారు. కార్యక్రమానికి తారకరత్న సతీమణి అలేఖ్య తన పిల్లలతో కలిసి హాజరై తారకరత్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అట్లూరి దీపక్, చెరుకూరి రవి, కాకర్ల గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సౌండ్ పొల్యూషన్.. కేసు నమోదు

బాలానగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం మరో సౌండ్ పొల్యూషన్ కేసు నమోదైనట్లు బాలానగర్ సీఐ నర్సింహరాజు తెలిపారు. బాలానగర్ ఐడీపీఎల్ కాలనీ ఎదురుగా ఉన్న ఆదర్శనగర్‌లో ఓ వివాహ వేడుకలో సమయపాలన పాటించకుండా బరాత్ తీస్తూ సౌండ్ పొల్యూషన్‌కు పాల్పడుతుండగా పెట్రోలింగ్‌కు వచ్చిన కానిస్టేబుల్ బ్యాండ్ ఆపివేయాలని సూచించాడు. దీంతో పెళ్లివారికి కానిస్టేబుల్‌కు మధ్య వాగ్వాదం తలెత్తింది. బరాత్‌ను అలాగే కొనసాగించడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఫ్లెక్సీల తొలగింపుపై జూపల్లి ఆగ్రహం

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ అధికారులు కేవలం బీఆర్ఎస్ ఫ్లెక్సీలను మాత్రమే తొలగించడంపై కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తచేశారు. మంగళవారం కూకట్‌పల్లిలోని నివాసంలో జూపల్లి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదినం పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను మున్సిపల్ అధికారులు తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో అన్ని పార్టీలను ఒకేలాగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందన్నారు. కేవలం బీఆర్ఎస్‌కి చెందిన ఫ్లెక్సీలను మాత్రమే ఎందుకు తొలగించారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్.. పేదలకు వరం

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 18(ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిందని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. మూసాపేటకు చెందిన శ్రావణి అనారోగ్యంతో బాధపడుతూ ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావును సంప్రదించడంతో వెంటనే కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్‌కు సమాచారం అందించి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించారు. మంజూరైన రూ.54,500 చెక్కును మంగళవారం రమేశ్‌గుప్తాకు అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, శివచౌదరి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు



కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఎమ్మెల్యే అధికార పార్టీలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారన్న పేరు సంపాదించారు. 2014లో తొలిసారి టీడీపీ ఎమ్మెల్యే అయిన దగ్గరి నుంచి తెలంగాణ ప్రజలతో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తా ప్రజలు ఎక్కువగా నివాసం ఉంటున్న కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్లతో పాటు గేటెడ్ కమ్యూనిటీల్లో నివాసం ఉంటున్న వివిధ రాష్ట్రాల ప్రజల విజ్ఞప్తులపై కూడా సానుకూలంగా స్పందించి సమస్యలను తనదైన శైలిలో పరిష్కరిస్తూ వచ్చారు. 2018లో రెండోసారి టీఆర్ఎస్, 2023లో బీఆర్ఎస్ తరపున మూడోసారి విజయం సాధించినా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఉండటంతో నిధులు లేకపోవడంతో నిత్యం ఏదో ఒక సమస్యపై బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి అధికారులను నిలదీస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నా నాయకులు, కార్యకర్తలు అధికార పార్టీలోకి వెళ్లాలన్న ఆలోచన రాకుండా చేయడంలో సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు. కేపీహెచ్‌బీలో రాజీవ్‌గాంధీ ఫ్లై ఓవర్, ఏడోఫేజ్‌లో ఆర్‌యూబీ, బాలాజీనగర్ డివిజన్‌లో కైత్లాపూర్ ఆర్వోబీ, బాలానగర్‌లో ఫ్లై ఓవర్, కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ పరిసరాల్లో సుందరీకరణ, కేపీహెచ్‌బీలో మహిళా పార్కు, ఆరో ఫేజ్‌లో ఇండోర్ స్టేడియం, కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1లో డంపింగ్ యార్డు స్థలంలో క్రీడా ప్రాంగణం, బాలాజీనగర్‌లో ఫ్రీడం ఆయిల్ పార్కు, నియోజకవర్గ వ్యాప్తంగా మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లు, ఇండోర్ షటిల్ కోర్టులు, అలాగే కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లో కేటీఆర్ పేరుతో హౌసింగ్‌బోర్డు స్థలం హెచ్ఎండీఏకు అప్పగింత, చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, ధోబీఘాట్‌లు, శ్మశాన వాటికలను అభివృద్ధి చేశారు. ప్రస్తుత కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ స్థలాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కేటాయించగా.. దాన్ని పీఎస్‌కు ఇచ్చి అప్పట్లో కేసీఆర్, కేటీఆర్, ఇతర ఉన్నతాధికారుల నుంచి మెప్పు పొందారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారన్న నమ్మకాన్ని 11 ఏళ్లుగా కొనసాగిస్తూ ఉన్నారు.



రోడ్డు ఓపెన్ చేయడంతో ప్రారంభమైన రాకపోకలు

రోడ్డు ఓపెన్ చేశారు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): పనులు నత్తనడకన అనే శీర్షికతో ఈనెల 15న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు మూడు రోజులుగా పనులు వేగవంతం చేశారు. తారానగర్, గచ్చిబౌలి రోడ్డు రెండు నెలలుగా మూసివేయడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నాలా పనులు పూర్తిగా నత్తనడకన సాగుతున్నాయని, ప్రారంభించి రెండు సంవత్సరాలు గడిచినా పూర్తికాలేదని కథనంలో ప్రచురితమైంది. పనులు ఓ వైపు జరుగుతుండగా, మరోవైపు మూసిన పాతరోడ్డును అధికారులు పునరుద్ధరించారు. దీంతో నల్లగండ్ల ఫ్లైఓవర్ మీదుగా వెళ్లే వారు తారానగర్, గచ్చిబౌలి మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, వాహన దారులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.


యూజీడీ నిర్మాణ పనుల శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ హమీద్‌పటేల్

యూజీడీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

గచ్చిబౌలి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ ఓయూ ప్రొఫెసర్ కాలనీలో రూ.75 లక్షలతో యూజీడీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ ఓయు కాలనీలో కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ పొంగిపొర్లుతుందని, రోజురోజుకు సమస్య తీవ్రరూపం దాల్చుతుందని, పనులు ప్రారంభిస్తే సమస్యను అదిగమించవచ్చన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమమం కోసమే తాను పాటుపడతానని, ఇలాంటి సమస్యలు ఎక్కడ ఉన్న వెంటనే పరిష్కార మార్గం చూపుతామని ఆయన అన్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన చిరకాల స్వప్నమని గాంధీ అన్నారు. యూజీడీ పైప్ లైను పనులతో ఓయూకాలనీలో ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం శరత్‌రెడ్డి, మేనేజర్ సందీప్, నాయకులు ఊట్ల కృష్ణ, తిరుపతిరెడ్డి, దశరథ్, శ్రీనివాస్‌చౌదరి, రమేష్‌పటేల్, తిరుపతియాదవ్, అక్షయ్ పాల్గొన్నారు.

ఆస్తిపన్ను టార్గెట్‌ను అదిగమిస్తాం: డీసీ

గచ్చిబౌలి, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): 2024-25 ఆర్థిక సంవత్సరంలో శేరిలింగంపల్లిలో ఆస్తిపన్ను వసూళ్లలో టార్గెట్‌ను అదిగమిస్తామన్నారు. ఇప్పటి వరకు రూ.240 కోట్లు ఆస్తిపన్ను వసూలు చేయడం జరిగిందని ఉప కమిషనర్ ముకుందారెడ్డి తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇచ్చిన టార్గెట్ రూ.390 కోట్లు ఇచ్చారని, గత ఏడాది మాత్రం రూ.235 కోట్లు వసూలు చేయడం జరిగిందన్నారు. అధికారులు ఇచ్చిన టార్గెట్ చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మార్చి 31లో టార్గెట్‌ను అదిగమిస్తామన్నారు. సర్కిల్ పరిధిలో మొండి బకాయిలు ఉన్నాయని, వారందరికి నోటీసులు పంపడం జరిగిందని, సిబ్బందితో రివ్యూ సమావేశాలు నిర్వహించి రోజువారీగా టార్గెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఆరు నెలలుగా తరుచు ప్రభుత్వ సర్వేలు చేయడంలో ఆస్తిపన్ను వసూళ్లలో కొంతవరకు వెనుకబడ్డామని, అయినా తమ సిబ్బంది నిరంతరం కష్టపడి ఆస్తిపన్ను వసూళ్లు చేస్తున్నారని రోజువారిగా వారికి టార్గెట్ ఇవ్వడం, సాయంత్రం రివ్యూ చేయడం జరుగుతుందని ఉప కమిషనర్ ముకుందారెడ్డి తెలిపారు. మార్చి 31 వరకు టార్గెట్‌ను చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాధవరెడ్డి తదితరులు

తెలంగాణలో జనసేన పార్టీకి గుర్తింపు

- హర్షం వ్యక్తం చేసిన నాయకులు
- జన సైనికుల సంబరాలు

చందానగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ జాబితాలో జనసేన పార్టీని ఎన్నికల సంఘం చేర్చి సింబల్‌ను రిజర్వ్ చేసిన శుభసందర్భంగా ఆపార్టీ నాయకులు మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమానికి నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్.మాదవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి అంతంతమాత్రమే జరిగిందన్నారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించడానికి జనసే పార్టీ నమస్తే శేరిలింగంపల్లి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తుందని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో చందానగర్, మియాపూర్ డివిజన్ల ఆధ్యక్షుడు అరుణ్‌కుమార్, హరినాయక్, చందానగర్, హఫీజ్‌పేట్ డివిజన్ల ప్రధాన కార్యదర్శులు వులిసి శ్రీనివాసరావు, నిరంజన్‌కుమార్ నాయకులు విష్ణువర్ధన్‌నాయక్, శివ, పంతంరంగ శ్రీనివాస్, గుంటూరు శ్రీనివాస్, జనసైనికులు. జనవీర మహిళలు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఉప కేంద్రం పరిధిలోని పలుకాలనీల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ పిరునాయక్ తెలిపారు. ఉదయం 11 నుంచి 2 గంటల వరకు జలకన్య బస్టాప్, ఆల్విన్‌కాలనీ శివనగర్, సాయినగర్, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు వేంకటేశ్వరనగర్, పాపిరెడ్డినగర్, మాధవరం కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.


ఇన్‌స్పెక్టర్ రాజేష్‌ను సత్కరించి శుభాకాంక్షలు చెబుతున్న వివేకానందనగర్ డివిజన్ బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా రాజేష్

హైదర్‌నగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్‌ను మంగళవారం బీజేపీ పార్టీ వివేకానందనగర్ డివిజన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, వేణుగోపాల్, కరుణాకర్ పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధి పనుల్లో జాప్యం..

నిత్యం ట్రాఫిక్‌జాంతో ఇబ్బంది పడుతున్న వాహన దారులు

మియాపూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు చేసేటప్పుడు ముందస్తుగా ప్రజలకు ఇబ్బంది కలగడకుండా ప్రణాళికలు రూపొందించాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరించడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ప్రధానంగా నిత్యం రద్దీగా ఉండే ప్రదాన రహదారుల్లో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ, మంజీర లైన్ల పనులు చేసే సమయంలో అందుకు అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటుచేసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహన దారులకు ఇబ్బంది లేకుండా నూతన రోడ్ల నిర్మాణం చేయాల్సి ఉంది. దీనికి తోడు రద్దీగా ఉండే ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయాల్సిన సమయంలో వేగవంతంగా పూర్తిచేయాల్సి ఉంది. కేవలం పది నుంచి వారం రోజుల్లో పూర్తయ్యే రోడ్లకు నెలల తరబడి చేస్తున్నారు. తవ్విపడవేసిన మట్టికుప్పలు రహదారిని మూసివేయడంతో నిత్యం ట్రాఫిక్‌తో ఎక్కడ వాహనాలు అక్కడ ఆగిపోయి రహదారుల గుండా ప్రయాణించే వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ఇటీవల శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గుంతల మయంగా మారిన రహదారుల ప్రాంతంలో అధ్వానంగా ఉన్న డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనులు చేపట్టారు. ప్రధానంగా మియాపూర్ డివిజన్ మక్తామహబూబ్‌పేట, ఎంఎనగర్-ప్రశాంత్‌నగర్, కృషినగర్ నుంచి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు దారిలో రోడ్డును తవ్వి వదిలేశారు. నెలల తరబడి వదిలేసి నిర్మాణం పూర్తి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. హెచ్ఎంటీ స్వర్ణపురిలో ఓ వైపు రోడ్డు కేవలం వారం రోజుల్లో పూర్తి కావాల్సిన పని వారాలాగా సాగుతునే ఉంది. దీంతో వన్‌వేతో తీవ్ర ట్రాఫిక్‌జాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదేవిధంగా మియాపూర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డులో మియాపూర్ మదీనగూడ నుంచి బీహెచ్ఎఎల్ చౌరస్తా వరకు మంజీర లైను, రోడ్డు పనులతో ఆయా ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. దీంతో ఆయా ప్రాంతాల్లో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్ల కోసం రోడ్లకు అడ్డంగా భారీగా మట్టికుప్పలు ఏర్పాటు చేశారు. అయితే అక్కడ ఎటువంటి ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయకపోవడంతో రాకపోకలు సాగించే వారు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ సమస్య లేకుండా ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.


హెచ్ఎంటీ స్వర్ణపురి, ప్రశాంత్‌నగర్‌లో తవ్విపడవేసిన రోడ్లు


ప్రశాంత్‌నగర్‌లో తవ్విపడవేసిన రోడ్లు

రోడ్డు పనులు పూర్తిచేయాలి



హెచ్ఎంటీ స్వర్ణపూరి రోడ్డు జాప్యం మూలంగా ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. దీనివల్ల వాహనాల రద్దీతో గంటల తరబడి రోడ్లపై ఉండాల్సి వస్తుంది. రాత్రిపూట రోడ్డు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలి.

- కె.సతీష్‌బాబు, వాహన దారుడు

పనులు పూర్తిచేస్తాం



హెచ్ఎంటీ స్వర్ణపురి, ప్రశాంత్‌నగర్‌లో రూ.75 లక్షలతో నూతన రోడ్ల నిర్మాణం చేపట్టారు. ప్రజలు, వాహనదారులు ఆయా ప్రాంతాల్లో ఇబ్బందులు పడుతున్నారు. త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.

- ఉప్పలపాటి శ్రీకాంత్, మియాపూర్ కార్పొరేటర్

వైభవంగా స్వాతీ నక్షత్ర పూజలు.. తిరు కల్యాణం

ఖైల్‌కాలనీ,ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో నృసింహ స్వామికి విశేష పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీ వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో గల లక్ష్మీనరసింహ స్వామికి ఉదయం 108 సుగంధ నదీజాలలతో కూడిన ద్రవ్యాలు, మధు, ఫలరసాలతో అభిషేకం నిర్వహించారు. వేదోక్త మహా పంచామృతాభిషేకం, తామర పువ్వులతో పుష్పార్చన, సుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం, సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దివ్య కల్యాణం కనుల పండువగా జరిగింది. వేద పాఠశాల విద్యార్థులు పారాయణం నిర్వహించారు. సామూహిక సహస్రనామార్చన జరగగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మూల విగ్రహానికి అభిషేకం, విశేష పుష్పాలంకరణతో లక్ష్మీనరసింహస్వామి మూల విగ్రహం

ప్రశాంత్‌నగర్‌లో మురుగు పరుగు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డు సాయి ప్రశాంత్‌నగర్ రోడ్డు నంబర్ 9లో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. దీంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మ్యాన్‌హోల్ నిండి మురుగు నీరుపొంగి పొర్లుతుంది. దీంతో తీవ్ర దుర్వాసన రావడంతో అటుగా వెళ్లేవారు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు వెంటనే స్పందించి మురుగు పరుగుకు అడ్డుకట్టవేయాలని పలువురు కోరుతున్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

మియాపూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కాలనీల్లో నిఘా పర్యవేక్షణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట డివిజన్ జనప్రియనగర్ ఫేస్ -1,2 అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు యువ నాయకుడు నిమ్మల ధాత్రినాథ్‌గౌడ్ సొంత నిధులు రూ.4 లక్షతో 32 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ప్రతి కాలనీ వాసులు ముందుకువచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నిఘా వ్యవస్థ బలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జయసూర్య, మల్లకార్జున్, సుధాకర్‌దాస్, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో క్యాబ్ డ్రైవర్ మృతి

రాయదుర్గం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూలు జిల్లా శంకర్‌కొండ తండా గ్రామం వెల్దండ మండలానికి చెందిన నేనావత్ ధర్మ(26) బతుకు దెరువు కోసం ఐదేళ్ల క్రితం వచ్చి ఎల్బీనగర్‌లో నివాసం ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు. కాగా మంగళవారం మధ్యాహ్నం 1.49 గంటల సమయంలో నానక్‌రాంగూడలోని మీనాక్షి టవర్ దగ్గర నిలిపివున్న కారులో స్టీరింగ్‌పై తలవాల్చి పడిపోయి ఉండటంతో స్థానికులు గమనించి రాయదుర్గం పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకుని కదలిక లేకుండా పడివున్న ధర్మను కొండాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ధర్మను పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి ఫోన్‌లో అతని పేదనాన్న కుమారుడి ఫోన్ నంబర్ ఉండటంతో సమాచారం అందించారు. మృతుడి ముక్కు నుంచి రక్తం కారి, వాంతి చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.


యాగశాలలో జరుగుతున్న విశేష హోమం

రామాలయంలో నారసింహ హోమం

ఖైల్‌కాలనీ, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ ఎంఐజీకాలనీలోని రామాలయంలో జరుగుతున్న 20వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం విశేష హోమాలు జరిగాయి. గర్భాలయంలో మూలమూర్తులకు నిత్యపూజలు, అభిషేకాలు, అర్చనలు జరిగాయి. విష్వక్సేన పూజ, పుణ్యావచనం, సామూహిక లక్ష తులసి పూజలు జరిగాయి. అమ్మవారికి కుంకుమార్చన జరగగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అంజనేయస్వామికి నింబ, కదళీ, సింధూర, తమలపాకులతో విశేష అర్చన నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలలో నిత్యహోమంతో పాటు శ్రీ సుదర్శన. నారసింహ హోమం వైభవంగా జరిగింది. దేవాలయ ప్రధాన అర్చకులు పెద్దింటి వెంకట భాస్కర సత్యనారాయణ చార్యుల పర్యవేక్షణలో జరగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు పూజాద్రవ్యాలు సమర్పించి ఉత్సవంలో పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

హెచ్‌సీయూలో ఎస్ఎఫ్ఐ మహాసభలు

రాయదుర్గం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ 18వ మహాసభలు క్యాంపస్‌లోని అంబేడ్కర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. ఈ మహాసభలలో అంతర్జాతీయ, జాతీయ సమస్యలపై, విద్యార్థుల సమస్యలపైన వివిధ తీర్మానాలు చేశారు. విద్యా వ్యవస్థ ప్రైవేటీకరణ, మోదీ విధానాలకు వ్యతిరేకంగా తీర్మాణాలు చేశారు. మహాసభ 41 మందితో కమిటీ, 15 మందితో కారదర్శి వర్గాన్ని ఎన్నుకుంది. ఉపాధ్యక్షులుగా అతీక్, దేబస్రీత, మోహిత్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శికులుగా సుభాషిణి, అకాశ్, కృప ఎన్నికయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా లెనిన్, కార్యదర్శిగా పంకజ్‌ను ఎన్నుకున్నారు. విద్యార్థుల సమస్యలు, విద్యార్థి వ్యతిరేక పాలసీలపై పోరాటాలు ముందుకు తీసుకెళ్లేందుకు మహాసభ తీర్మానించింది.


వివేకానందనగర్ డివిజన్‌కు చెందిన పాతూరి వెంకట్రావును సన్మానిస్తున్న నాయకులు

అత్యధిక టీడీపీ సభ్యత్వాలు చేసిన వారికి సన్మానం

హైదర్‌నగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన సభలో సభ్యత నమోదులో పాల్గొని రాష్ట్రంలో అత్యధికంగా సభ్యత్వాలు చేసినటువంటి అడాక్ కమిటీ సభ్యులను, అత్యధిక సభ్యత్వాలు చేసిన కార్యకర్తలను మంగళవారం ఘనంగా సన్మానించారు. టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్ బక్కిన నరసింహులు, టీటీడీ సభ్యులు నర్సిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామాబుపాల్ రెడ్డి పాల్గొని అత్యధిక సభ్యత్వాలు చేసినవారిన ఘనంగా సన్మానించారు. వివేకానందనగర్ డివిజన్‌కు చెందిన పాతూరి వెంకట్రావు అత్యధిక సభ్యత్వాలు చేసినందుకు సన్మానించారు.


మంత్రి పొన్నంను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూన సత్యంగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్

మంత్రి పొన్నంను కలిసిన నాయకులు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కులగణన సర్వే నిర్వహించి ఓబీసీల సాధికారత కోసం డేటాను ఉపయోగించాలనే నిర్ణయం తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూన సత్యంగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ అన్నారు. మంగళవారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఓబీసీల సాధికారత, అభివృద్ధి కోసం 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించే చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): సొమ్ము ఒకడిది... సోకు మరొకడది అన్న చందంగా భవన యజమానుల తీరు ఉంది. రోడ్డును ఆనుకొని ఉన్న భవనాల యజమానులు రోడ్డును సగం ఆక్రమించి చిరు వ్యాపారులకు అద్దెకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని అరికట్టాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. పలుకుబడి ఉన్న వారికే వత్తాసు పలుకుతున్నట్లు అధికారుల తీరు మారింది. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సెంట్రల్ పార్కు, కేవీఆర్ రోడ్డు, సిరిప్లానెంట్ రోడ్డు, జయభేరి తదితర ప్రాంతాల్లో ఉదయం, సాయంత్ర సమయంలో వాహనదారులు, పాదాచారులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి డబ్బాలను ఏర్పాటు చేయడంలో జనానికి ఇబ్బందికరంగా మారుతుంది. ఈ విషయంపై స్థానికులు ఎన్నిసార్లు తెలియజేసినా పట్టించుకోవడం లేదని, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వ్యాపారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


సెంట్రల్ పార్కులో రహదారిపై వెలిసిన డబ్బాలు

రోడ్డుపైకి రావాలంటే ఇబ్బంది

రహదారిని ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. ఉదయం సాయంత్రం రోడ్డుపైకి రావాలంటేనే ఇబ్బందికరంగా ఉంది. వాహనాలు రోడ్డు పైనే పార్కింగ్ చేసి వెళుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై వెలసిన దుకాణాలను తొలగించాలి.

- లక్ష్మి, స్థానికురాలు

తాగునీటికి కటకట

● స్పందించని అధికారులు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : గత 20 రోజుల నుంచి నీటిసరఫరా సరిగా రావడం లేదని, సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డినగర్ కాలనీవాసులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలం రాకముందే తాగునీటి పరిస్థితి ఇలా ఉంటే, రాబోయే రోజుల్లో ఎలా ఉంటుందోనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాగునీరు సరిగా రాకపోతే ఎలా అని కాలనీవాసులు పేర్కొంటున్నారు. నాలుగైదు రోజులకు ఒకసారి వస్తున్న తాగునీరు వచ్చీరానట్టుగా వస్తోందని, తాగునీటిని కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం, కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంతో ఇలా జరుగుతోందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో తాగునీరు సరఫరా జరిగినప్పుడు వాల్వ్ నుంచి నీరు వృథాగా పోతుందని, అలాంటి ప్రాంతాల్లో మరమ్మతులు చేపడితే బాగుంటుంది. అధికారులు స్పందించి ఎంఎన్‌రెడ్డినగర్‌లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోరు

తాగునీరు రావడం లేదని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. మా ప్రాంత మేనేజర్‌కు తెలియచేద్దామంటే కనీసం ఫోన్ లిఫ్ట్ చేసే పరిస్థితి లేదు. నీళ్ల వచ్చినా లోప్రెజర్‌లో వస్తున్నాయి. ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా చలనం లేదు.

- గోవర్ధన్‌రెడ్డి , కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : సాంకేతిక మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు గాజులరామారం ఏఈ చైతన్యభార్గవ్ ఓ ప్రకటనలో తెలిపారు. గాజులరామారం డివిజన్‌లోని మెట్‌కానిగూడ, ఉషోదయకాలనీ ఫీడర్ల పరిధిలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు ఓక్షిత ఎన్‌క్లేవ్, వీనస్ ఎన్‌క్లేవ్, మోడీ ఎలిగెన్స్, సోమిరెడ్డి వెంచర్, కృష్ణమహాలక్ష్మీనగర్, మెట్‌కానిగూడలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.



శ్రీరంగం గోపికృష్ణమాచార్యులుకి వినతిపత్రాన్ని అందజేస్తున్న అర్చకులు

అర్చకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : దేవాలయాల్లో అర్చకులపై దాడి చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని హరిహర అర్చకుల సంఘం అధ్యక్షులు శ్రీరంగం గోపికృష్ణమాచార్యులు అన్నారు. మంగళవారం జీడిమెట్ల డివిజన్‌లోని మూడుగుళ్ల దేవాలయంలో అర్చకులపై జరిగిన దాడులపై సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. భవిష్యత్తు కార్యాచరణపై తీసుకోవాల్సిన విధి విధానాలపై చర్చించారు. అనంతరం అర్చకులు అధ్యక్షునికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శివస్వామి, సోను, రంగనాథ్, పరశురామ్, శర్మ, కులకర్ణి, కరుణాకర్ పాల్గొన్నారు.



రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలు

చెత్తను తొలగించాలని వినతి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా మారింది. శివారెడ్డినగర్ నుంచి సాయినగర్, శ్రీనివాస్‌నగర్ వెళ్లే రోడ్డు పక్కన ఇళ్లలోని చెత్తను కొందరు తీసుకువచ్చి ఇక్కడ వేస్తున్నారు. రోజుల తరబడి చెత్త నిల్వ ఉండటంతో కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు తెలుపుతున్నారు. స్వచ్ఛ ఆటోలు సక్రమంగా రాకపోవడంతోనే చెత్తను డంపింగ్ చేస్తున్నట్లు పలువురు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



కమిషనర్ కృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న మాజీ ఉప సర్పంచ్ దేవేందర్

రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి నుంచి బహదూర్‌పల్లికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా నిర్మాణాలు, సామగ్రిని తొలగించాలని మేడ్చల్ కలెక్టర్, కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కృష్ణారెడ్డికి మాజీ ఉప సర్పంచ్ జెమ్మి దేవేందర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రోడ్డులో హెచ్ఎండీఏ ద్వారా గతంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాలను కూల్చి వేశారని, కొన్ని ప్రాంతాల్లో అలాగే ఉన్నాయని, దీంతో రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయన్నారు. గతంలో కొంపల్లి మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. ఈ రహదారిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని, కూల్చివేసిన నిర్మాణ సామగ్రిని తొలగించకపోవడంలో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందన్నారు. అధికారులు స్పందించి, విస్తరణ పనులు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.



ఇరుకుగా మారిన ప్రస్తుత జగద్గిరిగుట్ట బస్టాండ్

ఆర్టీసీ డిపో మంజూరు చేయాలి

దుండిగల్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్టలో నూతన ఆర్టీసీ బస్‌డిపోను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఐపీఎస్ అధికారి సజ్జనార్‌ను బీజేపీ నాయకులు ఆకుల సతీష్ మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బస్టాండ్‌లో ప్రజలు ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ రద్దీతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే లోకల్ బస్సులు రాకపోకలు సాగించే సమయంలో బస్సులు మలుపుకోవడానికి కూడా మూల మలుపులు లేవని తెలిపారు. అలాగే పార్కింగ్‌కు స్థలాలు లేక డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని సజ్జనార్‌కు వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పక్కనే ఉన్న హెచ్ఎంటీ ఖాళీ స్థలం సర్వే నంబర్ 50లో పదెకరాల స్థలం కేటాయించి డిపోను నిర్మించాలని కోరారు. స్పందించిన సజ్జనార్ ప్రభుత్వ స్థలం కేటాయింపు విషయంలో కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా తెలియచేస్తానని, బస్‌డిపోను మంజూరు చేసేందుకు కృషి చేస్తామని హామీ నిచ్చినట్లు సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, అరుణ్‌రావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జంట సర్కిళ్లలో ముగిసిన
దరఖాస్తుల సూపర్ చెకప్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అయితే నగర శివారులోని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని ఎనిమిది డివిజన్లలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎన్యూమరేటర్లతో సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి దరఖాస్తుల్లో ఉన్న వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులు, అనర్హులను గుర్తించడం, తుది జాబితాను అధికారులను అందజేశారు. అయితే ఎన్యూమరేటర్లు సక్రమంగా సర్వే చేశారా.. లేదా..? అనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పరిశీలించేందుకు సూపర్ చెకప్ కార్యక్రమాన్ని చేపట్టగా ప్రత్యేక బృందాలతో పునఃసర్వే చేశారు. ఆయా సర్కిళ్ల వారిగా చేసిన సర్వే వివరాలు కిందివిధంగా ఉన్నాయి.

కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో..

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని రంగారెడ్డినగర్(127), సుభాష్‌నగర్(130), కుత్బుల్లాపూర్(131), జీడిమెట్ల(132) డివిజన్లలో 45,088 దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చాయి. అయితే ఎన్యూమరేటర్ల సర్వేలో 44,533 దరఖాస్తులను సర్వే చేశారు. మిగతా 555 దరఖాస్తుదారులను పరిశీలించేందుకు వెళితే ఖాళీ చేయడం, కొందరు తప్పుడు దరఖాస్తులు చేయడం, సొంత ఇంటిలో ఉన్నా కిరాయికి ఉంటున్నామని తెలిపే వాటిని సర్వే చేయడంలేదని అధికారులు తెలిపారు. అయితే 44,533 దరఖాస్తుల్లో 5 శాతం చొప్పున ర్యాండమైజేషన్‌లో 1,838 గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెకప్ పేరుతో 11 మంది అధికారులు మళ్లీ సర్వే చేశారు. వారు 313 దరఖాస్తులు సక్రమంగా లేవని గుర్తించారు.

ఉన్నతాధికారులకు పంపుతాం

ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహించిన ఇందిరమ్మ సూపర్ చెకప్‌లో ప్రత్యేక బృందాలు సర్వే చేపట్టాయని ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలు తెలిపారు. తిరస్కరించిన వాటిని తొలగించి మిగతా దరఖాస్తుల జాబితాను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. అదేవిధంగా త్వరలో నిర్వహించే వార్డుసభల్లో సందేహాలు, ఫిర్యాదులను స్వీకరిస్తామన్నారు. సభల్లో అర్హులుంటే చేర్చడం, అనర్హులుంటే చేర్చేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలను పంపడం జరుగుతుందన్నారు.



సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్ల పనితీరును పరిశీలిస్తున్న డీసీ మల్లారెడ్డి (ఫైల్)

గాజులరామారం సర్కిల్‌లో..

గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం(125), జగద్గిరిగుట్ట(126), చింతల్(128), సూరారం(129) డివిజన్లలో 49483 దరఖాస్తులు రాగా, 49,378 మాత్రమే సరైనవిగా ఎన్యూమరేటర్లు గుర్తించారు. ఈ దరఖాస్తులను ఇందిరమ్మ సూపర్ చెకప్‌లో భాగంగా ర్యాండమైజేషన్‌లో 5 శాతం అంటే 2,261 దరఖాస్తులను ఎంపిక చేసి ఎనిమిదిమంది అధికారులు పునఃసర్వే చేపట్టారు. ఈ సర్వేలో 260 దరఖాస్తులను తిరస్కరించి 2001 మందికి ఆమోదించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాధవరెడ్డి తదితరులు

తెలంగాణలో జనసేనకు గుర్తింపు

● హర్షం వ్యక్తం చేసిన నాయకులు

● జన సైనికుల సంబురాలు

చందానగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ జాబితాలో జనసేన పార్టీని ఎన్నికల సంఘం చేర్చి సింబల్‌ను రిజర్వ్ చేసిన శుభ సందర్భంగా ఆపార్టీ నాయకులు మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమానికి నియోజకవర్గం ఇన్‌చార్జి డాక్టర్.మాదవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి అంతంతమాత్రమే జరిగిందన్నారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించడానికి జనసే పార్టీ నమస్తే శేరిలింగంపల్లి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తుందని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో చందానగర్, మియాపూర్ డివిజన్లు అధ్యక్షుడు అరుణ్‌కుమార్, హరినాయక్, చందానగర్, హఫీజ్‌పేట్ డివిజన్లు ప్రధాన కార్యదర్శులు వులిసి శ్రీనివాసరావు, నిరంజన్‌కుమార్ నాయకులు విష్ణువర్ధన్ నాయక్, శివ, పంతంరంగ శ్రీనివాస్, గుంటూరు శ్రీనివాస్, జనసైనికులు. జనవీర మహిళలు తదితరులు ఉన్నారు.

రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు

● వేలల్లో దండుకుంటున్న యజమానులు

● పట్టించుకోని అధికారులు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : సొమ్ము ఒకడిది...సోకు మరొకడది అన్న చందంగా భవన యజమానుల తీరు ఉంది. రోడ్డును ఆనుకొని ఉన్న భవనాల యజమానులు రోడ్డును సగం ఆక్రమించి చిరు వ్యాపారులకు అద్దెకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని అరికట్టాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. పలుకుబడి ఉన్న వారికే వత్తాసు పలుకుతున్నట్లు అధికారుల తీరు మారింది. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సెంట్రల్ పార్కు, కేవీఆర్ రోడ్డు, సిరిప్లానెంట్ రోడ్డు, జయబేరి తదితర ప్రాంతాల్లో ఉదయం, సాయంత్ర సమయంలో వాహనదారులు, పాదాచారులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి డబ్బాలను ఏర్పాటు చేయడంలో జనానికి ఇబ్బందికరంగా మారుతుంది. ఈ విషయంపై స్థానికులు ఎన్నిసార్లు తెలియజేసినా పట్టించుకోవడం లేదని, అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వ్యాపారస్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



సెంట్రల్ పార్కులో రహదారిపై వెలిసిన డబ్బాలు

రోడ్డుపైకి రావాలంటే ఇబ్బంది

రహదారిని ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. ఉదయం సాయంత్రం రోడ్డుపైకి రావాలంటేనే ఇబ్బందికరంగా ఉంది. వాహనాలు రోడ్డు పైనే పార్కింగ్ చేసి వెళుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై వెలసిన దుకాణాలను తొలగించాలి.

- లక్ష్మి, స్థానికురాలు

మట్టి బాటిళ్లకు భలే గిరాకీ

నిజాంపేట, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : వేసవి ప్రారంభమవడంతో ప్రజలు మట్టితో తయారుచేసిన వాటర్ బాటిళ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. మట్టితో తయారు చేసిన పాత్రల్లో నీటిని తాగితే ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. వేసవిలో చల్లటినీరు తాగేందుకు ప్రజలు ఇష్టపడుతున్నారు. వారి అభిరుచులను గుర్తించి తయారీదారులు కుండలతో పాటు రంజన్లు, బాటిళ్లను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ప్రధాన రహదారులు, కూడళ్లలో విక్రయాలు చేస్తున్నారు. దీంతో ఎక్కువగా మట్టి పాత్రలను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.



తోపుడు బండిపై విక్రయానికి సిద్ధంగా మట్టి బాటిళ్లు

వైభవంగా స్వాతి నక్షత్ర పూజలు.. తిరు కల్యాణం

భెల్‌కాలనీ,ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో నృసింహస్వామికి విశేష పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీ వేంకటేశ్వర, యోగేశ్వరస్వామి దేవస్థానంలో గల లక్ష్మీనరసింహస్వామికి ఉదయం 108 సుగంధ నదీజలాలతో కూడిన ద్రవ్యాలు, మధు, ఫలరసాలతో అభిషేకం నిర్వహించారు. వేదోక్త మహా పంచామృతాభిషేకం, తామర పువ్వులతో పుష్పార్చన, సుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం, సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దివ్య కల్యాణం కనుల పండువగా జరిగింది. వేద పాఠశాల విద్యార్థులు పారాయణం నిర్వహించారు. సామూహిక సహ్రనామార్చన జరగగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మూల విగ్రహానికి అభిషేకం, విశేష పుష్పాలంకరణతో లక్ష్మీనరసింహస్వామి మూల విగ్రహం



ఇన్‌స్పెక్టర్ రాజేష్‌ను సత్కరించి శుభాకాంక్షలు చెబుతున్న వివేకానందనగర్ డివిజన్ బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా రాజేష్

హైదర్‌నగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్‌ను మంగళవారం బీజేపీ పార్టీ వివేకానందనగర్ డివిజన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, వేణుగోపాల్, కరుణాకర్ పాల్గొన్నారు.



వివేకానందనగర్ డివిజన్‌కు చెందిన పాతూరి వెంకట్రావును సన్మానిస్తున్న నాయకులు

అత్యధిక టీడీపీ సభ్యత్వాలు చేసిన వారికి సన్మానం

హైదర్‌నగర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన సభలో సభ్యత నమోదులో పాల్గొని రాష్ట్రంలో అత్యధికంగా సభ్యత్వాలు చేసినటువంటి అడాక్ కమిటీ సభ్యులను, అత్యధిక సభ్యత్వాలు చేసిన కార్యకర్తలను మంగళవారం ఘనంగా సన్మానించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్‌గౌడ్, బక్కిన నరసింహులు, టీటీడీ సభ్యులు నర్సిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామాబుపాల్ రెడ్డి పాల్గొని అత్యధిక సభ్యత్వాలు చేసినవారిని ఘనంగా సన్మానించారు. వివేకానందనగర్ డివిజన్‌కు చెందిన పాతూరి వెంకట్రావు అత్యధిక సభ్యత్వాలు చేసినందుకు సన్మానించారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

మియాపూర్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): కాలనీల్లో నిఘా పర్యవేక్షణకు సీసీ కెమెరాలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట డివిజన్ జనప్రియనగర్ ఫేస్ -1, 2 అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు యువ నాయకుడు నిమ్మల ధాత్రినాథ్‌గౌడ్ సొంత నిధులు రూ.4 లక్షలతో 32 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ప్రతి కాలనీ వాసులు ముందుకువచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నిఘా వ్యవస్థ బలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జయసూర్య, మల్లకార్జున్, సుధాకర్‌దాస్, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

హెచ్‌సీయూలో ఎస్‌ఎఫ్‌ఐ మహాసభలు

రాయదుర్గం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్‌ఎఫ్‌ఐ 18వ మహాసభలు క్యాంపస్‌లోని అంబేడ్కర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. ఈ మహాసభలలో అంతర్జాతీయ, జాతీయ సమస్యలపై, విద్యార్థుల సమస్యలపైన వివిధ తీర్మానాలు చేశారు. విద్యా వ్యవస్థ ప్రైవేటీకరణ, మోదీ విధానాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేశారు. మహాసభ 41 మందితో కమిటీ, 15 మందితో కారదర్శి వర్గాన్ని ఎన్నుకుంది. ఉపాధ్యక్షులుగా అతీక్, దేబస్రీత, మోహిత్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా సుభాషిణి, ఆకాశ్, కృప ఎన్నికయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా లెనిన్, కార్యదర్శిగా పంకజ్‌ను ఎన్నుకున్నారు. విద్యార్థుల సమస్యలు, విద్యార్థి వ్యతిరేక పాలసీలపై పోరాటాలు ముందుకు తీసుకెళ్లేందుకు మహాసభ తీర్మానించింది.

23 నుంచి రేణుకా ఎల్లమ్మదేవి జాతర

గాజులరామారం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్‌లోని బాలయ్యనగర్‌లో రేణుకాఎల్లమ్మదేవి ఆలయ 21వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. నవగ్రహపూజ నుంచి మొదలై చండీయాగం, రేణుక ఎల్లమ్మదేవి కల్యాణం, బోనాల జాతరను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం అన్నదాన ప్రసాదం నిర్వహిస్తామన్నారు.



రేణుకాఎల్లమ్మదేవి



సత్తయ్య స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు

సత్తయ్య సేవలు మరువలేం

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సీపీఐ మాజీ మండల కార్యదర్శి సత్తయ్య సేవలు మరువలేమని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ ఏసురత్నం అన్నారు. సత్తయ్య 7వ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గుబురుగుట్టలోని ఆయన స్మారకస్థూపం వద్ద సీపీఐ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్సయ్య, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఆయన అభిమానులు, కార్మికులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ

ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు, ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫిడరేషన్ ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు గొంగళ్ల సంజీవరెడ్డి జన్మదినం సందర్భంగా టీపీసీసీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో ఈఎస్‌ఐ ఆస్పత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లేబర్ సెల్ చైర్మన్ రాంబాగ్ ప్రకాష్‌గౌడ్, సుజిత్‌గాంధీ, సుదర్శన్‌రెడ్డి, భాస్కర్, భరత్ గౌడ్, చంద్రయ్య, శివనారాయణ, శ్రీధర్‌గౌడ్, నయీమ్ పాల్గొన్నారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)



వార్షికోత్సవ పూజలు

జీడిమెట్ల డివిజన్‌లోని దండమూడి ఎన్‌క్లేవ్‌లో శ్రీశ్రీశ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం పూజలు జరుగుతున్నాయి. మంగళవారం జరిగిన పూజల్లో బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి భరత్ సింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనను శాలువాతో సన్మానించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

అనుమానాస్పద స్థితిలో క్యాబ్ డ్రైవర్ మృతి

రాయదుర్గం, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూలు జిల్లా శంకర్ కొండ తండా గ్రామం వెల్దండ మండలానికి చెందిన నేనావత్ ధర్మ(26) బతుకు దెరువు కోసం ఐదేళ్ల క్రితం వచ్చి ఎల్బీనగర్‌లో నివాసం ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు. కాగా మంగళవారం మధ్యాహ్నం 1.49 గంటల సమయంలో నానక్‌రాంగూడలోని మీనాక్షి టవర్ దగ్గర నిలిపివున్న కారులో స్టీరింగ్‌పై తలవాల్చి పడిపోయి ఉండటంతో స్థానికులు గమనించి రాయదుర్గం పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటన స్థలానికి చేరుకుని కదలిక లేకుండా పడివున్న ధర్మను కొండాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ధర్మను పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి ఫోన్‌లో అతని పెదనాన్న కుమారుడి ఫోన్ నంబర్ ఉండటంతో సమాచారం అందించారు. మృతుడి ముక్కునుంచి రక్తం కారి, వాంతి చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.